www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 5 ఫిబ్రవరి 2023
5
వైఎస్ఆర్

ముగిసిన వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి- కడప అర్బన్

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పురుషుల వాలీబాల్ పోటీలను నగరంలోని డిఎస్ఎ స్టేడియంలో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిసి మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మయ్య హాజరై మాట్లాడారు. యువత క్రీడల్లో ముందుండాలని క్రీడల వల్ల మానసిక ఒత్తుల తొలగుతాయని చెప్పారు. నెహ్రూ యువ కేంద్ర ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఇది ఒక్క మంచి అవకాశంగా భావించాలని సర్వ శిక్షణ అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం విజేతలకు ట్రోఫీ, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో స్టెప్ సిఇఒ సాయి గ్రేస్ జిల్లా నెహ్రూ యువ అధికారి మణికంఠ క్రీడాకారులు, నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

పేరుకే.. ఎఫ్ఆర్ఎస్!

- ఇష్టారాజ్యంగా జిజిహెచ్‌లో అటెండెన్స్
- గైర్హాజరీని క్యాజువల్ లీవులుగా మార్చుకునే కుమ్మక్కు
- నిద్రావస్థలో జిజిహెచ్ మెడికల్ కళాశాల యంత్రాంగం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా సర్వజన ఆస్పత్రి ఆవరణలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఫేసియల్ రికగ్నిజేషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) పేరుకే పరిమితమైంది. జిల్లాలోనే ప్రభుత్వ ప్రధాన వైద్య కళాశాలగా గుర్తింపును కలిగి ఉంది. సుమారు 200 మంది ఫ్యాకల్టీ వైద్యులు, సుమారు 20 మంది అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగులు, సుమారు 120 మంది ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ ఉద్యోగులు ఉన్నట్లు అంచనా. వీరిలో అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగులు తమ విధులకు డుమ్మాకొట్టడం, సమయపాలన పాటించకపోవడం, గైర్హాజరీని క్యాజువల్ లీవులుగా మార్చుకునేందుకు ఉన్నతాధికారులతో కుమ్మక్కు కావడం వంటి ఘటనలకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. ఇటువంటి ప్రభుత్వ ప్రధాన మెడికల్ కళాశాలలో 20 శాతం మందికి పైగా ఉద్యోగులు గైర్హాజరు కావడం, మధ్యాహ్నం 11.46 గంటల నుంచి 12.30 గంటలకు సైతం

ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వేస్తున్నారు. జనవరి నెలలో కొంత మంది ఉద్యోగులు వరుసగా సుమారు 10 రోజులకుపైగా గైర్హాజరీగా నమోదు కావడం గమనార్హం. ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ అమలు ఉద్దేశంతో అధికారుల్లో బాధ్యతను గుర్తుచేయడమనే విషయం తెలిసిందే. రిమ్స్ మెడికల్ కళాశాలలో ప్రభుత్వ ఆశయం నీరుఃగారిపోతోంది. మెడికల్ కళాశాల ఉన్నతాధికారులు, గైర్హాజరీలతో కుమ్మక్కు కావడమే కారణమనే వాదన వినిపిస్తోంది. కొంతకాలంగా అనంతపురం జిల్లా నుంచి వచ్చే ఓ సూపరింటెండెంట్ శనివారం మధ్యాహ్నం 11.46 గంటలకు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గది దగ్గర ఉన్న ఫేసియల్ రికగ్నైజేషన్ సిస్టమ్‌లో అటెండెన్స్ వేయడం విస్మయాన్ని కలిగించింది. ప్రతిరోజూ అటెండెన్స్ వేస్తున్నట్లు సమాచారం. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, అడ్మినిస్ట్రేషన్ ఉన్నతాధికారులు ప్రేక్షక పాత్ర వెనుక కుమ్మక్కు ఉందనే వాదన వినిపిస్తోంది. దీనిపై మెడికల్ కళాశాలకు చెందిన అధికారులతో ఆరా తీయగా ఆబ్సెంట్లను క్యాజువల్ లీవులుగా తీసుకునే అవకాశం ఉందనే వాదన చేయడం గమనార్హం.

లోపాలను సరిదిద్దుతా

ఎఫ్ఆర్ఎస్‌ను పకడ్బందీగా అమలు చేస్తున్నాం. ఎఫ్ఆర్ఎస్ అమలు నిమిత్తం ముగ్గురు అధికారులను కేటాయించాం. వారి పర్య వేక్షణలో ఎఫ్ఆర్ఎస్ నడుస్తోందని, ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్దు కుంటామని పేర్కొనడం గమనార్హం.

- డాక్టర్ సురేఖ, జిజిహెచ్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, కడప.

అభివృద్ధికి ఆయువుపట్టు 'ఎస్‌హెచ్‌జిలు'

- కలెక్టర్ వి.విజయ్ రామరాజు

ప్రజాశక్తి - కడప

జిల్లాలో పేదరిక నిర్మూలన, అభివృద్ధి, సాధికారితకు స్వయం సహాయక సంఘాలు ఆయువుపట్టు అని కలెక్టర్ వి. విజయరామరాజు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ విసి హాలులో డిఆర్‌డిఎ, మెప్మా పరిధిలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న వివిధ రకాల పనుల పురోగతిపై పీడీలు ఆనంద్ నాయక్, రామ్మోహన్‌రెడ్డిలతో కలిసి క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లాలో జరుగుతున్న పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో పాటు వికలాంగులు, వృద్ధాప్య, ఎఫ్‌పిఒ, రాగ్ పికర్స్, చిరు వ్యాపారుల గ్రూపులను ఏర్పాటు చేసి వారి జీవన ప్రమాణాలను, ఆర్థిక స్థితిని మెరుగు పరచాలన్నారు. సామాజిక భద్రతలో భాగంగా వృద్ధాప్య మహిళా సంఘాలను ఏర్పాటు చేసి ఆయా సంఘాల పటిష్టతకు కృషి చేయాలన్నారు. మెప్మా పరిధిలో పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా డిఆర్‌డిఎ పరిధిలో మండలాల్లోనూ చిరు వ్యాపారులకు (స్ట్రీట్ వెండర్లు) . స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి పిఎం నిధి, జగనన్న తోడు పథకాలతో పాటు వ్యాపారాభివృద్ధి కోసం గ్రూపుల వారీగా రుణ సదుపాయం కల్పించాలన్నారు. సభ్యులందరికీ పెన్షన్లు, ఆరోగ్యశ్రీ కార్డులు, నివాస గృహాలు అందుతున్నాయా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రాథమిక సెక్టారులోని వ్యవసాయం, ఇండస్ట్రియల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలన్నారు. రాగ్ పికర్స్ (పాత దుస్తులు, చిత్తు కాగితాలు ఏరుకునే వారు)కు కూడా ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి గ్రూపులను ఏర్పాటు చేసి బ్యాంకుల నుండి రుణ సహాయం అందించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడలన్నారు. మెప్మా పరిధిలో మండల వారీగా నిర్వహణ సంతృప్తిగా ఉన్న ఆశ్రమాల జాబితాను కూడా సిద్ధం చేయాలన్నారు. డిఆర్‌డిఎ మెప్మా సిబ్బంది ప్రతి ఒక్కరూ గ్రూప్ ఫార్మేషన్, ఫైనాన్సింగ్, గ్రౌండింగ్, బుక్ కీపింగ్ మొదలైన ప్రక్రియలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. మండలాల్లో సచివాలయాల వారీగా ఎన్ని స్వయం సహాయక సంఘాలున్నాయనే వివరాలను అందజేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేస్తూ సమావేశంలో ఏపీడీలు, డిపిఎంలు, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్ రామరాజు

నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతాం

- రోడ్డు విస్తరణకు సహకరించిన స్థల యజమానులకు కృతజ్ఞతలు
- ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, నగర మేయర్ కె. సురేష్ బాబు

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతామని, రోడ్డు విస్తరణకు సహకరించిన స్థల యజమానులకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా, నగర మేయర్ కె. సురేష్ బాబు అన్నారు. నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నుంచి వై. జంక్షన్ మధ్య 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు విస్తరణకు అంగీకరించి బాండు పత్రాలను తీసుకో వడానికి అంగీకరించిన భవన యజమానులతో శనివారం కడప కార్పొరేషన్ కార్యాలయంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తొలుత కడప నగర అభివృద్ధికి సహకరించిన స్థల యజమానులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఏ నగరమైన అభివృద్ధి చెందాలంటే రోడ్డు విస్తరణలు అనేది ఎంతో ముఖ్యమని ఉన్నారు. కడప నగరంలోని 16 రోడ్లను విస్తరణ చేసేందుకు నిర్ణయించామని చెప్పారు. మహావీర్ సర్కిల్ నుంచి రిమ్స్ రోడ్డు వరకు, మహావీర్ సర్కిల్ నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ చేయనున్నామని చెప్పారు. తరువాత విస్తరణకు వచ్చిన రోడ్లలో (4) నాలుగు రోడ్లని అంబేద్కర్ సర్కిల్ నుంచి వై జంక్షన్ వరకు, కృష్ణా సర్కిల్ నుంచి దేవుని కడప రోడ్డు, మాసాపేట సర్కిల్ నుంచి బైపాస్ రోడ్డుకు, అన్న మయ్య సర్కిల్ నుంచి గోకుల్ లాడ్జి వరకు ఈ నాలుగు రోడ్లకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రూ. 305 కోట్ల మంజూరు చేశారని వివరించారు. జిల్లాలో మొట్ట మొదటిసారిగా టిడిఆర్‌లను మన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో మనమందరం కలిసి ఈ నగరాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మేయర్ మాటాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కడప నగర సుంద్రీకరణకు అనేక పనులకు అనుమతించారని చెప్పారు. కడప నగరాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ప్రస్తుతం రోడ్ల విస్తరణకు సహకరించిన స్థల యజమానులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్థల దాతలను వారు సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా

శివరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

కడప : మహాశివరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వి. విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 18న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్‌లోని విసి హాలులో జిల్లాలోని అన్ని ప్రముఖ శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ముఖ్యమైన శైవక్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు వెళ్తారని చెప్పారు. వారందరికీ ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆలయాల ఇఒలను ఆదేశించారు. ప్రతి క్షేత్రం వద్ద కచ్చితంగా పిఎ సిస్టం, కమాండ్ కంట్రోల్ రూమును ఏర్పాటు చేయా లన్నారు. ఆలయాల వద్ద క్యూలైన్ల బ్యారికేడింగ్, బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేయా లన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, వైద్య శిబిరం, 108, 104 వాహనాలు, అగ్నిమాపక శిబిరం ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెసి సాయి కాంత్‌వర్మ కార్యక్రమంలో ప్రవీణ్ చంద్, డిఎఫ్ఒ సందీప్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, ఆర్‌డిఒలు కడప డిఎస్‌పి బి.శివారెడ్డి, దేవా దాయ శాఖ సహాయ కమిషనర్ శంకర్ బాలాజీ, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

'యువగళం'తో వైసిపి ఉక్కిరిబిక్కిరి

కడప : ఓ పక్క లోకేష్ యువ గళం పాదయాత్ర, మరో వైపు అవినాష్ రెడ్డి సిబిఐ కేసులు, సొంత పార్టీ ఎమ్మెల్యేల ఎదురు దాడితో వైసిపి సర్కార్ ఉక్కిరిబిక్కిరి అవుతోందని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, జిల్లా మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పోలీసులు ప్రజలకు రక్షక భటులా, లేదా భక్షకభటులా అని ప్రశ్నించారు. నారా లోకేష్ పాదయాత్రకు రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి వైసిపి సర్కార్‌కు చెమటలు పడుతున్నాయని అన్నారు. పాదయాత్ర ఇలాగే కొనసాగితే తమకు ఓటమి తప్పదని గ్రహించి పోలీసులను ఉసిగొల్పి పాదయాత్రకు అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. డిఎస్‌పి సుధాకర్ రెడ్డి నాయకత్వంలో పోలీసులు యువగళం పాదయాత్రలో పాల్గొన్న వాలంటీర్ల పైన దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని, ఒకరు ఆ సుపత్రిలో చావు బతుకులతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలకు నాయకులకు అనుమతులు ఇచ్చి నిబంధనలు ఉల్లంఘించారంటూ లోకేష్‌తో పలువురిపై కేసులు నమోదు చేయడం దారుణమని వాపోయారు. ఇటీవల చోటు చేసుకున్న సంఘటనకు ప్రధాన కారకులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో 22 డివిజన్ ఇన్‌ఛార్జి శీను, విశ్వనాథ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వికాస్ హరికృష్ణ

అందుబాటులో అన్ని రకాల వైద్య సేవలు

చెన్నూరు : మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని(సి హెచ్ సి) ఏర్పాటు చేశామని, ఇందులో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాని పిహెచ్‌సి కమిటీ చైర్మన్ సురేష్‌యాదవ్, మండల వైద్యాధికారి బి. చెన్నారెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉండేలా మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతి సోమవారమూ చర్మవ్యాధులు, జనరల్ మెడికల్ వైద్యులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

అవగాహన పెంపొందించుకోవాలి : స్టెప్ సిఇఒ

కడప : కెరీర్ గైడెన్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలని విద్యార్థులకు స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్ సూచించారు. శనివారం స్టెప్ ఆధ్వర్యంలో జడ్‌పి ఉన్నత పాఠశాలలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు యువత సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్ సంధ్య, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ శ్రీనివాసులు, విద్యార్థులు, హెడ్మాస్టర్ భాగ్యవతి, ఏకలవ్య ఫౌండేషన్ జిల్లా విద్య కోఆర్డినేటర్ నరేష్, మీకోసం సేవా సమితి అధ్యక్షులు విష్ణు వర్ధన్, స్టెప్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు హేయం

బద్వేలు : తమ డిమాండ్ల సాధనకు కృష్ణా జిల్లా గన్నవరంలోని ధర్మస్థలిలో సంకల్ప దీక్ష చేస్తున్న యుటిఎఫ్ రాష్ట్ర నాయకులను, ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టు చేయడం హేయనీయమని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక కార్యాలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చకపోగా దీక్ష చేస్తున్న వారిని అడ్డుకోవడం సరైంది కాదని పేర్కొన్నారు. సిపిఎస్‌ను రద్దు చేయకపోగా నాలుగేళ్ల పాటు కమిటీల పేరుతో కాలయాపన చేసి ఇప్పుడు ఉద్యోగులను మరోసారి దగా చేసేందుకు జిపిఎస్ విధానాన్ని తెరమీదకు తెచ్చారని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలి

- రేపు 'అంగన్వాడీల' చలో కలెక్టరేట్

కడప అర్బన్ : వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీల పెంచాలని, ప్రభుత్వమే గ్యాస్‌ను ఉచితంగా సరఫరా చేయాలని ఈనెల 6వ తేదీన చలో కలెక్టరేట్ కార్యాలయం కార్యక్రమం నిర్వహించనున్నమని అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. లక్ష్మీదేవి తెలిపారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలకు సుప్రీంకోర్టు పనికి తగ్గ వేతనం రూ.26 వేలు ఇవ్వాలని చెప్పారు. అంగన్వాడీలకు పేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలను తహశీల్దార్, ఎంపిడిఒ, ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని ఆమె తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా నిత్యావసర వస్తువులు సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఐసిడిఎస్‌కు బడ్జెట్లో నిధులు తగ్గించారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను కుదిస్తున్నారని వాపోయారు. గ్యాస్ ధరలు బాగా పెరిగిపోయాయని ప్రభుత్వమే సరఫరా చేయాలని పేర్కొన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించనున్నామని చెప్పారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మీదేవి పాల్గొన్నారు.

రాజధాని అమరావతిలోనే కొనసాగాలి

కడప అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని విశాఖ నుంచి పరిపాలన కొనసాగిస్తానని జగన్ మోహన్ రెడ్డి ప్రకటన మోసపూరితమని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు మండిపడ్డారు. శనివారం డివైఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలోనే కొనసాగించాలని తెలిపారు. 5 కోట్ల రాష్ట్ర ప్రజలకు మన రాజధాని ఏదో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో ఇంకా విచారణ జరుగుతున్నప్పటికీ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర రాజధాని విశాఖపట్టణం నుంచి పరిపాలన కొనసాగిస్తామని ప్రకటించడం కోర్టును దిక్కరించడమేనని తెలిపారు. సమావేశంలో డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు విజయ్, నాయకులు పాల్గొన్నారు.

14న బహుజన చైతన్య యాత్ర

కడప అర్బన్ : బహుజన చైనత్య యాత్ర ఈనెల 14న కడపకు చేరుకుంటుందని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి సగిలి గుర్రప్ప పేర్కొన్నారు. శనివారం కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా కన్వీనర్ టీ.ఎస్. జయరాం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి నేతృత్వంలో బహుజన రాజ్యాధికార చైతన్య యాత్ర కడప నుంచి రోడ్డు మార్గాన మైదుకూరులో సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు.

జన్మనిచ్చిన అమ్మను మరువొద్దు

కడప అర్బన్ : నవ మాసాలు మోసి జన్మనిచ్చిన అమ్మను మరువకూడదని, ఆమె రుణం కొంతైనా తీర్చుకోవాలని టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్ బాబు పేర్కొన్నారు. శనివారం జలతోటి లక్ష్మీదేవి తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారులు రిమ్స్ లోని ఆదరణ కేంద్రంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయ కుమార్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు పెనుబాల ప్రేమ్ కుమార్, తెలుగు యువత కార్యదర్శి షేక్. రెహమాన్, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుడు సి.యస్.నాసర్ ఆలీ,నగర అధ్యక్షులు షేక్. ఇమ్రాన్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, జలతోటి ప్రభు కుమార్, స్వర్ణ సుబ్బరాయుడు జలతోటి నవీన్ కుమార్, చాంద్ బాషా ఆదరణ నిర్వాహకులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న అమీర్‌బాబు

సిబిఐపై ఎదురు కేసులు పెట్టింది వైసిపినే

కడప అర్బన్ : మాజీమంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసును సిబిఐకి అప్పగించాలని వైసీపీ కోరిందని మేయర్ చెప్పడం దుర్మార్గమని, ఇలా అబద్దాలు ఆడితే ప్రజల్లో నమ్మకం కోల్పోతారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ అన్నారు.శనివారం హరి టవర్స్ లో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. జగన్ ప్రతి పక్షంలో ఉన్నపుడు సిబిఐ విచారణ కోరుతూ 2019, మార్చి 19 న హైకోర్టును ఆశ్రయించారని పేర్కొన్నారు. జగన్ సీఎం కాగానే 2020, ఫిబ్రవరి 6న కేసును ఉపసంహరించుకున్నారనే వాస్తవాన్ని మేయర్ సురేష్ బాబు గుర్తెరగాలని అన్నారు. సిబిఐ అధికారులపై ఎదురు కేసులు పెట్టింది ఎవరో మేయర్ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ జిపి గుర్రప్ప, మాజీ ఎపిపి శంకర్ రెడ్డి, బలిజ సంఘం నాయకులు నాగరాజు, టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు గన్నేపాటి మల్లేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హరిప్రసాద్

కేన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించాలి

- రిమ్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ

ప్రజాశక్తి-కడప సిటీ

కేన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే నియంత్రించవచ్చని రిమ్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ పేర్కొన్నారు. నగర శివారులోని రిమ్స్‌లో ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న కేన్సర్ మహమ్మారికి మనోధైర్యమే మందు అని చెప్పారు. ప్రతిఒక్కరూ కేన్సర్‌పై అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించడానికే ప్రతి ఏడాదీ ఫిబ్రవరి 4న కేన్సర్ దినోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వరలక్ష్మి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సిఎస్ ఆర్ఎంఒ డాక్టర్ శ్రీనివాసులు, కళాశాల ఎన్ఎస్ఎస్ ఇన్‌ఛార్జి అసిస్టెంట్ ప్రోఫెసర్ డాక్టర్ రాజు దాసరి, నర్సింగ్ సూపరింటెండెంట్లు కళాశాల వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, కళాశాల సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. **జెవివి ఆధ్వర్యంలో..** **కడప అర్బన్ :** కేన్సర్ డే సందర్భంగా జెవివి ఆధ్వర్యంలో వివేకానంద మహిళా డిగ్రీ కాలేజీలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రమోద పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్, రాష్ట్ర కమిటీ సభ్యులు సరస్వతి, జిల్లా ఉపాధ్యక్షులు సునీత, యూత్ నాయకుడు మధుసూదన్ పాల్గొన్నారు

మాట్లాడతున్న రిమ్స్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ

క్రీడల్లో గెలుపోటములు సమానమే

కడప అర్బన్ : ప్రతి విద్యార్థి గెలుపోటములను సమానంగా స్వీకరించి ధైర్యంతో ముందుకు వెళ్లాలని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రాజేష్ జువ్వ అన్నారు. శనివారం ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ క్రీడ వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. శారీరక దారుఢ్యం ఉన్నప్పుడే విద్యార్థి ధైర్యంగా ముందుకు వెళ్ళగలరని అన్నారు. డైరెక్టర్ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ లక్ష్యాన్ని ఏర్పరచుకుని లక్ష సాధనకు కృషి చేయాలని కోరారు. అనంతరం సుమారు 679మంది విద్యార్థులకు వివిధ క్రీడల్లో బహుమతి ప్రదానం చేశారు. రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి, క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో డీన్ శివకుమార్, సంధ్యారెడ్డి, పిఇటి జయచంద్ర, లక్ష్మయ్య, నాగార్జున, ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

పోరుమామిళ్ల టౌన్ : పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు బద్వేలు పట్టణంలోని ఆర్. సి.ఎం. హైస్కూల్ లో చదువుతున్న బాల బాలికలు 154 మందికి, మదర్‌థెరిసా చర్చి పరిధిలోని గ్రామాల నుండి వచ్చిన 160 మంది వృద్ధులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. వీరప్పల్లిలోని మైత్రి సదన్ కుట్టు సెంటర్‌లో శిక్షణ పొందుతున్న 15 మంది యువతులకు కుట్టు మిషన్లను ఉచి తంగా పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి యల్. ప్రసాద్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మదర్ థెరిసా చర్చి విచారణ గురువులు ఎల్. ఆరోగ్య రాజ్, మైత్రి సదన్ కుట్టు సెంటర్ నిర్వాహకురాలు సుజాత, విద్యార్థులు హాజరయ్యారు.

సైన్స్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా వేపరాల లాజర్

కడప అర్బన్ : ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ దక్షిణ భారతదేశ కార్యదర్శిగా యోగి వేమన విశ్వవిద్యాలయం సైకాలజీ శాఖ సహ ఆచార్యులు డాక్టర్ వేపరాల లాజర్ ఎంపికయ్యారు. ఈ మేరకు ది ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ మెంబర్షిప్ విభాగ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎస్. రామకృష్ణ నుంచి ఉత్తర్వులు అందాయి. లాజర్ జనవరి 5 నుంచి 8 వరకు నాగపూర్‌లో జరిగిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ లో పాల్గొని సైకాలజీ విభాగం పరిశోధన పత్రాన్ని కూడా సమర్పించారు. ఆ సందర్భంగా దక్షిణ భారతదేశ ప్రాతినిధ్యం గురించి ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ప్రతినిధులకు వివరించారు.

అవాకులు చెవాకులు మానుకోవాలి

కడప అర్బన్ : ఎంపీ అవినాష్ రెడ్డి విషయంలో టిడిపి ఎమ్మెల్సీ బీటెక్ రవి అవాకులు చెవాకులు మాట్లాడడం సరికాదని డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్ అన్నారు. శనివారం నగరంలోని డిప్యూటీ మేయర్ ఛాంబర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి వివేకా హత్య కేసులో నిందితులు ఎవరో సిబిఐ తెలుస్తుందన్నారు. బిటెక్ రవి, ఆదినారాయణరెడ్డి సిబిఐ ఆఫీసర్ల లాగా మాట్లాడుతున్నారని చెప్పారు. వీరిద్దరూ మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. సమావేశంలో కార్పొరేటర్ షఫీ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష

కడప అర్బన్ : సిపిఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు ఒక సంయుక్త పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

నిరాశాజనకం

ప్రజాదృష్టి

కేంద్ర బడ్జెట్ తీవ్రనిరాశను కలిగించింది. రాష్ట్ర విభజన సం దర్భంగా ఇచ్చిన హామీలను పదేళ్లలోపు నెరవేర్చుతామన్న వాగ్దానాన్ని నిలు వునా పాతరేసింది. తెలుగుజాతిని రెండుగా విభజించి తొమ్మిదేళ్లు గడిచి పోయింది. తొమ్మిదేళ్లలో కడప ఉక్కు పరిశ్రమ హామీ మొదలుకుని వెనుకబడిన ప్రాంతాలకు నిధుల కేటాయింపు, కడప-బెంగళూరు, కడప- విజయవాడ, ప్రొద్దుటూరు-కంభం, భాకరాపేట-ఉదయగిరి, ఓబులవారిపల్లి-కృష్ణపట్నం రైల్వేలైన్ల అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటినీ పట్టించుకోకపోవడం విస్మరించడం ఆందోళన కలిగిస్తోంది. ఏ రాష్ట్రంలో ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రానికి కేటాయింపులు చేయడం పరిపాటిగా మారింది. పొరుగు రాష్ట్రమైన కర్నాటకలో సమీపంలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో కరువు ప్రాంతం పేరుతో రూ.5,300 కోట్లు కేటాయించడం ఏవిలువకు ప్రస్థానమో చెప్పాల్సి ఉంది. ఇదేతరహాలో మిగిలిన ఎనిమిది రాష్ట్రాల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో వాటికి ప్రాధాన్యత ఇవ్వడం ఎంత వరకు సమంజసమో ఆలో చించాలి. కేంద్ర ప్రభుత్వానికి బడ్జెట్‌లో పారదర్శకత, నిబద్ధత లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాకు సంబంధించి కడప-బెంగళూరు రైల్వేలైన్ 13 కిలోమీటర్ల పూర్తి చేసిన సంగతినీ విస్మరించింది. 2022-23 బడ్జెట్‌లో రూ.249 కోట్లు కేటాయించింది. ఈ ఏడాది మొండిచేయిని చూపించడం ఆందోళన కలిగిస్తోంది. కడప-బెంగళూరు రైల్వేలైన్ మార్పు విషయమై రాష్ట్ర ప్రభుత్వ లేఖ పేరుతో కోల్డ్ స్టోరేజీకి చేర్చడం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.గత కేంద్ర బడ్జెట్లలో జిల్లాకు ఇంతటి తీవ్రస్థాయిలో నిర్లక్ష్యానికి గురైన బడ్జెట్ లేదనే విమర్శవినిపిస్తోంది. ఇటువంటి తీవ్ర వివక్ష పరిస్థితుల నేపథ్యంలో ఉక్కు సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను తగులబెట్టడం, నిరసన ప్రదర్శనలు చేయడం గమ నార్హం. వ్యవసాయానికి, ఉపాధి హామీ, విద్య, వైద్య రంగాల కేటాయింపుల్లో సుమారు 33 శాతానికిపైగా కేటాయింపులు తెగ్గోయడం తీవ్ర విమర్శలకు ఆస్కారాన్ని కలిగించింది. ఏటా ఉపాధి హామీ పథకానికి కేటాయింపులను తగ్గించడం, అదేసమయంలో కార్పొరేట్లకు రైటాఫ్ పేరుతో సుమారు రూ.ఐదు లక్షల కోట్లను ప్రోత్సాహకాల పేరుతో రద్దు చేయడం వంటి వివక్షా పూరిత ద్వంద్వ విధానాల పట్ల చైతన్యవంతం కావాలి. ఎక్కడికి అక్కడ కేంద్ర పాల కుల వివక్షా పూరిత విధానాలను నిలదీసి దారికి తెచ్చుకోవాలి. లేకపోతే ఎప్పటికీ మోసపోతూనే ఉంటామని గమనించాలి. దేశం లోనే రాయలసీమ ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమని అధ్యయనాలు చెబుతూనే ఉన్నాయి. ఇటువంటి వెనుకబడిన ప్రాం తాలకు బడ్జెట్లలో గణనీయంగా కేటాయింపులు చేయాల్సి ఉంది. కానీ అందుకు విరుద్ధంగా వెనుకబడిన ప్రాంతాల పురోభివృద్ధికి ఇటువంటి తిరోగమన రీతిలో బడ్జెట్ కేటాయింపులు చేయడం మరింత తిరోగమనానికి గురిచేస్తాయని చెప్పవచ్చు. రాయలసీమ వాసులు అప్రమత్తం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు.

- ప్రజాశక్తి- కడప ప్రతినిధి

ప్రజాప్రతినిధులను గౌరవించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ప్రజాప్రతినిధులను అధికారులు తప్పక గౌరవించాలని ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సభా భవనంలో శనివారం ఎంపిపి మూలె లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ నివేదికలను వివరించారు. జడ్‌పిటిసి బాలయ్య మాట్లాడుతూ చిలంకూరు హైస్కూల్లో మినరల్ వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని, వలసపల్లె నుండి ఎర్రగుంట్లకు వెళ్లే రోడ్డు ఇంకా పూర్తి కాలేదని, అంగన్వాడీ సెంటర్లు సరిగా పనిచేయడం లేదని, ఆర్‌టిపిపి నుండి నక్కలదిన్నె ద్వారా హైవేకు తోలడం ద్వారా బూడిద రోడ్లపై పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తెచ్చారు. కొందరు అధికారులు, సచివాలయ సిబ్బందికి ప్రజాప్రతినిధులు అంటే గౌరవం లేకుండా పోయిందని ఆగ్రహించారు. అన్ని శాఖల వారు ఐయామ్‌ఎటిడి తప్పనిసరిగా వేయాలని ఎంపిడిఒ ఆదేశించారు. ప్రతి బుధవారం కలెక్టర్ ఏదో ఒక సచివాలయం తనిఖీ చేస్తారని, కావున సచివాలయ సిబ్బంది బయటకు వెళ్లేటప్పుడు మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో రాసి వెళ్లాలని చెప్పారు. మండల వ్యాప్తంగా అన్ని శాఖల్లో సిబ్బంది కొరత వేధిస్తోందని, త్వరలో భర్తీలు చేసేలా చర్యలు చేపడతామని ఎంపిడిఒ పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పిటిసి బాలయ్య

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని పల్లవోలు కాశినాయన వృద్ధాశ్రమంలో శనివారం చాపాడు గ్రామానికి చెందిన రిటైర్డ్ హైకోర్టు జడ్జి రాజోలి బయపురెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బయపురెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ వీఆర్‌ఒ మనోహర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మధురెడ్డి, మనోహర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, జోగిరెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు వెంకయ్య, వృద్ధులు పాల్గొన్నారు.

అర్హులకు జగనన్న పక్కా గృహాలు : ఎంపిపి

ప్రజాశక్తి - చాపాడు

అర్హులైన వారికి జగనన్న పక్క గృహాలు వెంటనే మంజూరు చేస్తామని ఎంపిపి టి.లక్ష్మయ్య తెలిపారు. శనివారం తన కార్యాలయంలో హౌసింగ్ ఎఇ మహబూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఇంటి స్థలాన్ని కలిగి ఉండి ఇల్లు లేని వారికి వెంటనే ఇంటిని మంజూరు చేస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్ల ద్వారా అర్హులైన వారిని గుర్తించి దరఖాస్తులు హౌసింగ్ కార్యాలయంలో అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రాధాకృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్‌లో 'శ్రీచైతన్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వేంపల్లె

విజయవాడ పట్టణంలో ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన హ్యాండ్‌బాల్ పోటీల్లో అండర్-14 విభాగంలో 11 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తెలిపారు. స్థానిక పాఠశాలలో శనివారం ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ ఐదుగురు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. బాలుర విభాగంలో మోహన్‌రెడ్డి, ప్రశాంత్, బాలికల విభాగంలో తరుణి, లక్ష్మీఝాన్సీ, ఉదయ దీప్తి, పూజిత, బ్రాహ్మణి, భవిత, హర్షిత, జాహ్నవి ఉన్నారన్నారు. ప్రశాంత్, మోహన్‌రెడ్డి, తరుణి, లక్ష్మీఝాన్సీ, ఉదయదీప్తి అనే విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల డైరెక్టర్లు శ్రీ చైతన్యరెడ్డి, చేతన్‌రెడ్డి ఉన్నారు.

రోడ్ల విస్తరణకు సహకరించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల పట్టణాన్ని సుందరీకరణలో భాగంగా గాంధీ సర్కిల్ నుండి మార్కెట్ యార్డ్ వరకు రోడ్ల విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టామని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డి కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్మన్ వరప్రసాద్ అధ్యక్షతన రోడ్డు విస్తరణలో ఇల్లు, స్థలాలు కోల్పోతున్న బాధితులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్ల విస్తరణలో స్థలాలు, ఇళ్లు కోల్పోయే వారికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందజేస్తుందన్నారు. బాధితులు సంబంధించిన దస్తావేజ్ జిరాక్స్ కాపీలను తహశీల్దార్‌కు అందజేయాలన్నారు.

జాతీయ స్థాయికి 'ఐడిపిఎస్' విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - చాపాడు

30వ జాతీయ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్‌లో భాగంగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నోడల్ ఏజెన్సీ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ చిల్డ్రన్ సైన్స్ కార్యక్రమంలో స్థానిక ఐడిపిఎస్ విద్యార్థి షేక్ అసిఫా సంక్టిటి టు క్లారిటీ అనే అంశంపై ఇచ్చిన ప్రాజెక్టు జాతీయస్థాయి శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించేలా ప్రతిభ కనబరిచినట్లు ఐడిపిఎస్ డైరెక్టర్ వి.లోహిత్ రెడ్డి తెలిపారు. 9 దేశాల నుండి వచ్చిన సుమారు 650 మంది విద్యార్థుల్లో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న షేక్ అసిఫా తాను చేసిన ప్రాజెక్టు గురించి అనర్గళంగా చెప్పి శాస్త్రవేత్తలను అబ్బురపరిచారన్నారు. గతేడాది డిసెంబర్ 10,11వ తేదీల్లో తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయిలో టాప్ టెన్‌లో నిలిచి జాతీయ స్థాయికి ఎంపికైందన్నారు. కరెస్పాండెంట్ జయచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ రాధానాయర్, ఉపాధ్యాయులు విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

కుష్టు రహిత సమాజమే లక్ష్యం

ముద్దనూరు : కుష్టు వ్యాధి ప్రారంభ దశలో గుర్తించి మందులు వాడితే నయమవుతుందని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శనివారం స్థానిక పిహెచ్‌సి ఆధ్వర్యంలో జాతీయ కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎంపిడిఒ రమణారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ మహదేవ, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

మండలంలోని ఊటుకూరు కృష్ణుడి గుడి ఎదురుగా ఉన్న భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం నాగరాజు (30) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు ఇన్‌ఛార్జి ఎస్‌ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు.. మైదుకూరు మండలం గంజికుంట గ్రామ నివాసి చిన్న దండ్లూరు నాగమణి కుమారుడు చిన్నదండ్లూరు నాగరాజు టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు విచారణలో తెలియాల్సి ఉందని ఎస్‌ఐ తెలిపారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కారు ఢీకొని నేలకొరిగిన విద్యుత్ స్తంభం

- ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలోని కన్నెల్లూరు ప్రధాన కూడలి అయిన కోతి సమాధి దగ్గర ఎంపి 39 సిడి 6959 కారు విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టిన సంఘటన శనివారం ఉదయం 6 గంటలకు చోటుచేసుకుంది. ఈ ఘటనలో విద్యుత్ స్తంభం కుప్పకూలి యువకుడి, కారు డ్రైవరు కాలికి గాయమైంది. కారు డ్రైవర్ అతివేగంగా వాహనాన్ని నడపడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు పేర్కొంటున్నారు. కరెంటు స్తంభం కుప్పకూలడంతో విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టడంతో పెను ప్రమాదం తప్పింది. సంఘటనాస్థలాన్ని జమ్మలమడుగు అర్బన్ విద్యుత్ శాఖ ఎఇ సందర్శించారు. ప్రమాదంలో విరిగిన స్తంభం ప్రదేశంలో మరో స్తంభాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు.

ప్రమాదాలకు నిలయం.. వెదురూరు రోడ్డు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని నక్కలదిన్నె-వెదురూరు గ్రామాల రోడ్డు అధ్వానంగా తయారైంది. కొన్ని నెలలుగా వెదురూరు గ్రామం వద్ద ఇసుక క్వారీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. లారీలు, ట్రాక్టర్లు అధిక లోడుతో ఇసుకను ఈ మార్గాన తరలించడంతో చాలా ప్రదేశాల్లో పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. చాపాడు నుంచి నక్కలదిన్నె వరకు గత వేసవిలో నూతనంగా రోడ్డును ఏర్పాటు చేశారు. నక్కలదిన్నె నుంచి వెదురూరు వరకు మరమ్మతులు మాత్రమే చేపట్టారు. అధిక లోడుతో ఇసుక తరలించే వాహనాలు ఈ మార్గాన ప్రయాణించడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ఇసుక కాంట్రాక్టర్దారులు రాళ్లతో గుంతలను పూడ్చారు. ఈ రాళ్ల వల్ల ద్విచక్రవాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. గత పది రోజులుగా ఈ గుంతల్లో అదుపుతప్పి పడి ముగ్గురు కిందపడ్డారు. ఒక మహిళ తలకు బలమైన గాయమై చికిత్స పొందుతోంది. చాపాడులో హోటల్ నిర్వహిస్తున్న మరో మహిళకు కూడా గాయాలయ్యాయి. రాత్రి సమయాల్లో రాళ్లు తగిలి కిందపడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ మార్గాన తిప్పిరెడ్డిపల్లె, అనంతపురం, రాజుపాలెం, నరహరిపురం, వెదురూరు, కుచ్చుపాప గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. అధ్వానంగా ఉన్న రోడ్డును బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రాళ్లు తేలి అధ్వానంగా ఉన్న రోడ్డు

విమర్శించడమే పనిగా పెట్టుకోవడం సమంజసం కాదు

హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ప్రతిపక్ష నాయకులు కేవలం తనను విమర్శించడమే పనిగా పెట్టుకోవడం సమంజసం కాదని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. జమ్మలమడుగు-ముద్దనూరు పెన్నా నదిపై నిర్మించిన హైలెవెల్ వంతెనను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవగుడి సోదరుల సొంత గ్రామం దేవగుడిని అభివృద్ధి చేయ లేనివారు ఇతర ప్రాంతాలను ఏమి అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే జమ్మలమడుగు-ముద్దనూరు బ్రిడ్జి నీటి ప్రవాహానికి ఒక పిల్లర్ కృంగిపోయిందన్నారు. కేవలం 13నెలల్లోపు పనులను పూర్తి చేసి బ్రిడ్జినిప్రజలకు రాకపోకలకు అవాంతరం లేకుండా చేశామని తెలిపారు. ఆదినారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో జమ్మలమడుగును అభివృద్ధి చేశారన్నారు. టిడిపి హయాంలో నియోజకవర్గానికి చేయ లేదన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సిబిఐ విచారణలో మచ్చలేని నాయకుడిగా రుజువవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులకు దేవగుడి కుటుంబం టెండర్లలో పాల్గొంటూ సకాలంలో పనులు పూర్తి చేయకుండా అటకెక్కిస్తుందన్నారు. కరోనా వల్ల స్టీల్ ప్లాంట్ పనులకు ఆటంకం కలిగిందన్నారు. ఈనెల 15న సీఎం జగన్ స్టీల్‌ప్లాంట్ పనులను ప్రారంభిస్తారని వివరించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ, హస్తకళల చైర్‌పర్సన్ బడిగింజల విజయలక్ష్మి, వైసిపి పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ ముల్లా జానీ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంగదొడ్డి సింగరయ్య, డైరెక్టర్ మార్బుల్ శీను, కో-ఆప్షన్ సభ్యులు లక్ష్మయ్య, నాయకులు బడిగింజల చంద్రమౌళి, హనుమంతురెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, బేపారి షామీర్ అలీ, ఉప్పలపాటి యోబు, కిరణ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళుతున్నాం

ప్రజాశక్తి - చాపాడు

వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళుతున్నామని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. మండలంలోని అన్నవరం గ్రామంలో శనివారం ఆయన గృహసారథుల, సచివాలయ కన్వీనర్, మండల కన్వీనర్ అన్నవరం రామ్మోహన్‌రెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చెప్పినవి వంద శాతం చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హతగల వారికి పథకాలు అందుతున్నాయన్నారు. అన్నవరం గ్రామంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు రూ.7.34 కోట్లు, అభివృద్ధి ద్వారా రూ.1.23 కోట్లు ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపిపి టి.లక్ష్మయ్య, వైసిపి మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, జడ్‌పిటిసి భర్త శాంతరాజు, ఇఒపిఆర్‌డి రాధాకృష్ణవేణి, పంచాయతీరాజ్ ఎఇ ఈశ్వరయ్య, ఎఒ మ్యాగీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుబ్బరత్నమ్మ, పార్టీ నాయకులు నారాయణరెడ్డి, వెంకటరెడ్డి, పివి రమణారెడ్డి, జయరామిరెడ్డి, జయ సుబ్బారెడ్డి, మడూరు వినయ్‌కుమార్‌రెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, రమణయ్య, ప్రసాద్, మహేష్, సర్పంచులు పీరయ్య, మునీంద్ర, శ్రీనువాసులరెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, శివప్రసాద్, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

అన్నవరం సచివాలయం, ఆర్‌బికె ప్రారంభం

మండలంలోని అన్నవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, ఆర్‌బికె భవనాలను శనివారం ఎమ్మెల్యే ఎస్‌రఘురామిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ ప్రభుత్వ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థను అమలుపరిచిందన్నారు. సచివాలయం, ఆర్‌బికె, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను అన్ని రకాల హంగులతో నిర్మిస్తోందన్నారు. గ్రామాల్లో అన్ని రకాల వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అవసరమైన ఎరువులు, మందులు ఆర్‌బికెల్లో అందుబాటులో ఉంటున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మయ్య, పార్టీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, కాంట్రాక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

శనగ రైతుల హామీని నిలబెట్టుకోవాలి

మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనగ రైతులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో శనగ పంటను అధికంగా జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరంతోపాటు ఎర్రగుంట్ల, ముద్దనూరులో కూడా సాగు చేస్తారన్నారు. వీరిని దృష్టిలో పెట్టుకుని గతంలో జమ్మలమడుగుకు జగన్ వచ్చినప్పుడు శనగ రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం శనగ పంటకు ఒక క్వింటా రూ.4500 మాత్రమే ఉందని, వెంటనే రైతుకు న్యాయం జరిగేలా రూ.6,300 గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. శనగలను పొలాల్లో, కలాల్లోనే కొనుగోలు చేయాలన్నారు. ఆలస్యం చేసే కొద్ది రైతులు నష్టపోతారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి రైతుల మీద ప్రేమ ఉంటే వెంటనే శనగ రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. రమణారెడ్డి, శ్రీను, రాయల్ కిరణ్, లక్ష్మి నారాయణ, ఫిలిప్, నెల్సన్ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే పాదయాత్రకు అడ్డు

- జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

2024 ఎన్నికల్లో ఓటమి భయంతోనే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకుంటోందని టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి విమర్శించారు. శనివారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రను ప్రభుత్వం పోలీస్ యంత్రాంగంతో అడ్డుకోవాలని చూస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఎక్కడా లేనివిధంగా అధికార దుర్వినియోగానికి ప్రభుత్వం పాల్పడుతోందన్నారు. లోకేష్ పాదయాత్ర చేపట్టిన పది రోజులకే వైసిపి నాయకుల గుండెల్లో గుబులు మొదలైందన్నారు. కార్యక్రమంలో టిడిపి మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి, పార్లమెంటు కార్యనిర్వహ కార్యదర్శి సానా విజయభాస్కర్‌రెడ్డి, మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహబూబ్ బాషా, లాయర్ సుబ్బయ్య, సిద్దయ్య పాల్గొన్నారు

ఎగువభద్ర ప్రాజెక్ట్ పూర్తయితే ఎడారే

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కర్ణాటక రాష్ట్రం ఎగువ భద్ర ప్రాజెక్టు పూర్తి చేస్తే రాయలసీమ ఎడారి కాక తప్పదని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుంగభద్ర హై లెవల్ కెనాల్, లో లెవల్ కెనాల్, కెసి కెనాల్ ప్రాజెక్టులకు ఇప్పటికే సరిపడా నీరు రావడం లేదన్నారు. నీటి కేటాయింపులు లేని ఎగువ భద్ర ప్రాజెక్టును మోడీ ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించడంతోపాటు 2023-24 కేంద్ర బడ్జెట్‌లో రూ.5300 కోట్లు కేటాయించడం శోచనీయమని చెప్పారు. ఇంత జరుగుతున్నా జగన్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉదాసీనంగా ఉండడం గర్హనీయమని తెలిపారు. ఒక వైపు జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరానికి నిధులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. గిట్టుబాటు ధర లభించక బుడ్డ శనగ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. క్వింటాళ్ల రూ.6500తో రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనాలని డిమాండ్ చేశారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ముద్దనూరు

దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఇంటికి పథకాలు అందేలా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఎల్‌ఎమ్ కాంపౌండ్‌లో డిఎంఎఫ్ నిధులు రూ.7.50 లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంటును శనివారం మాజీ ఎంపిపి మునిరాజా రెడ్డి, సర్పంచు సరళతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు డాక్టర్ నవజ్యోత్‌రెడ్డి, నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రప్ప, మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సుమంత్ యాదవ్, ఉప సర్పంచు వీరాంజనేయరెడ్డి, నాయకులు ప్రశాంత్, వినయ్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫైనాన్స్ ఆగడాలను అరికట్టాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రొద్దుటూరు బ్రాంచ్‌కు సంబంధించి మహీంద్రా ఫైనాన్స్ వారి ఆగడాలు అరికట్టాలని సిపిఎం జమ్మలమడుగు కార్యదర్శి వీరనాల శివనారాయణ కోరారు. కంతులు కట్టాలని వేధిస్తున్నారని బాధితులతో కలిసి శనివారం స్థానిక అర్‌అండ్‌బి అతిదిగృహంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మైలవరం మండలం వేపరాల ఎస్సీ కాలనీ వాసులు 2018లో అప్పటి అవసరాల కోసం మహీంద్రా ఫైనాన్స్ దగ్గర ఇంటి స్థలం చూపి డబ్బులు తీసుకున్నారని పేర్కొన్నారు. కంతులు కడుతూ వస్తున్నారన్నారు. కరోనా సందర్భంలో ఆర్థికంగా చితికిపోయారని తెలిపారు. అనంతరం ఇప్పుడు వారు వడ్డీ మీద వడ్డీ వేసి డబ్బులు కట్టాలని వేధిస్తున్నారన్నారు. కడతామన్న అసలు తీసుకుని వేధింపులు ఆపాలని, లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బాధితులు నాగన్న, శంకర్, వెంకటయ్య, ఓబుల్ కృష్ణయ్య, చిన్న మునయ్య, వెంకటేశ్వర్లు, నడిపి ఓబులేసు, వెంకట రాముడు పాల్గొన్నారు.

23వ వార్డులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు అంకాలమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం శనివారం రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్ కొండలరావు వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు వెన్నపూస రవీంద్రారెడ్డి తరపున వార్డులలో ఉన్న ఓటర్లను కలుస్తున్నామన్నారు. కరపత్రాలను అందజేసి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో దశరథరామిరెడ్డి, చంద్రమౌళి, సంపత్, తిరుమలేశు, బాషా, కిషోర్ పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీరంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

పులివెందుల టౌన్ : స్థానిక శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి ఈ నెల 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం కార్యక్రమాలకు అంకురార్పణ చేసి సూర్యప్రభ వాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలు కార్యక్రమాలతోపాటు శుక్రవారం స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. శనివారం బ్రహ్మ రథోత్సవం ఉంటుందన్నారు.

రేపు మైలవరం మండల సమావేశం

మైలవరం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి సావిత్రమ్మ అధ్యక్షతన సోమవారం ఉదయం మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రామ చంద్రారెడ్డి తెలిపారు. సమావేశానికి అధికారులు తమ నివేదికలను తీసుకురావాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

ఎఫ్‌ఆర్‌ఎస్‌ను అమలు చేయరాదని వినతి

ప్రొద్దుటూరు : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఎపి ఎఫ్‌ఆర్‌ఎస్‌ను అమలు పరచకూడదని మున్సిపల్ కార్మిక సంక్షేమ సంఘం (సిఐటియు అనుబంధం) ప్రొద్దుటూరు శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంటి, సాల్మన్ కోరారు. ఆ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తమ ఆధార్‌కార్డును ఈ యాప్‌కు లింకు చేసుకోవద్దన్నారు. సిఐటియు నాయకత్వం ఆదేశించే లింకు చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు విజయకుమార్, రవణమ్మ, గుర్రమ్మ, ప్రమీలమ్మ, లక్ష్మీదేవి, నీతమ్మ, రమాదేవి, అన్నపూర్ణ, జాకోబు, మోహన్, ఓబయ్య పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో అబ్దుల్ కరీం

చాపాడు : టిడిపి యువ నాయకులు నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రకు మద్దతుగా శనివారం మండలంలోని ఖాదర్‌పల్లె గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ టిడిపి కువైట్ హవల్లి గవర్నరేట్ మైనారిటీ విభాగం కో-ఆర్డినేటర్ టి.అబ్దుల్ కరీమ్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ కరీం మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం నారా లోకేష్ పాదయాత్ర చేపడుతున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల నుంచి టిడిపికి ఆదరణ లభిస్తోందన్నారు.

పాదయాత్రలో లోకేష్‌ను కలిసిన అబ్దుల్ కరీం

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ : సిఐటియు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్

దేశ ప్రజల ఆస్తులను కార్పోరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టేలా మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని, దీన్ని నిరసిస్తూ ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ తెలిపారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అదానీ సామ్రాజ్యం కుప్పకూలిపోతుందని, రూ.10 లక్షల కోట్లు ఆవిరి అయిపోయిందని పేర్కొన్నారు. అవుట్ సోర్స్, కాంట్రాక్టు ఉద్యోగులకు, స్కీం వర్కర్లకు వేతనాల పెంచలేదన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోరాటం ద్వారా వచ్చిన 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడులుగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చారన్నారు. ఎనిమిది గంటల పనిని 12 గంటలకు చేశారని తెలిపారు. మత రాజ్యాల్లో అభివృద్ధి కాలేదని తెలిపారు. కార్మిక రైతు, కూలీ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు ఏరియా ఉపాధ్యక్షులు శివ నారాయణ, వినయ్ పాల్గొన్నారు.

జగనన్న నాయకత్వాన్ని బలపరుద్దాం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పుష్కలంగా అందుతున్నాయని, ప్రజాదరణ అలాగే పదిలంగా ఉందని సిఎం జగన్ నాయకత్వాన్ని మరోసారి బలపరిచేలా సమన్వయకర్తలు, వాలంటీర్లు, గృహసారథులు పని చేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపాలిటీలోని సచివాలయ కన్వీనర్లకు, గృహసారథులకు, వాలంటీర్లకు దొరసానిపల్లె రోడ్డులోని సెగిరెడ్డి కల్యాణమండపంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 98 శాతం పూర్తి చేశారన్నారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు పోలా శ్రీనివాసులరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారురెడ్డి, మున్సిపాలిటీ సచివాలయాల కన్వీనర్లు కాకర్ల నాగశేషారెడ్డి, పోస భాస్కర్, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, అధ్యక్షురాలు కోనేటి సునంద, మండల కన్వీనర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను ఆపాలి

ఎర్రగుంట్ల : మండలంలోని చిలమకూరు ఎస్‌సి కాలనీలో అక్రమంగా కడుతున్న నిర్మాణాలను ఆపాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు రాజమణి కోరారు. ఆ మేరకు శనివారం ఆమె చిలంకూరులో విలేకరులతో మాట్లాడుతూ ఎస్‌సి కాలనీలోని 937 సర్వేనెంబర్‌లో మూడున్నర ఎకరా ప్రభుత్వ స్థలం ఉందన్నారు. ఇందులో 2016లో ఇది ప్రభుత్వ స్థలం అని బోర్డు కూడా పాతారన్నారు. కానీ విఆర్‌ఒ మునయ్య ఈ స్థలాన్ని ఇళ్లున్న వ్యక్తులకు, మునుపు ప్రభుత్వ గృహాలు మంజూరైన వారికి డబ్బులకు ఆశపడి కేటాయిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని ఇదివరకే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇప్పటికైనా తహశీల్దార్ నిజ నిర్ధారణ చేసి విఆర్‌ఒపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజమణి డిమాండ్ చేశారు. అక్రమ కట్టడాలను ఆపకుంటే సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. దీనిపై తహశీల్దార్, విఆర్‌ఒను వివరణ కోరగా.. ఆ ప్రాంతాన్ని సోమవారం అందరి సమక్షంలో సందర్శించి, నిజనిర్ధారణ చేస్తామని పేర్కొన్నారు.

అభివృద్ధి పనుల తనిఖీ

లింగాల : గుణకణపల్లి, కోమనూతుల, పార్నపల్లి గ్రామాల్లో శనివారం ఎన్‌ఎల్‌ఎం కమిటీ బృందం అభివృద్ధి పనులపై అభివద్ధి పనులపై సభ్యులు సిసిఆర్ సాహూ సత్యబ్రత తనిఖీలు చేశారు ఇందులో భాగంగా హౌసింగ్, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఉపాధి హామీ, డ్వాక్రా తదితర వాటిపై లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. రైతులు వ్యవసాయ రంగంపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE : KADAPA

I.P.NO: 57 /2022

Sagili Shobarani, D/o: Sagili Selvaraj , Aged 34 years, Hindu, Private Teacher and Bussiness, Residing in D.NO: 40/174-7, Mutharasupalli, NGO Colony, Kadapa City, YSR Kadapa District. **...Petitioner**

Vs

1. Gajjela Sreeramulu Reddy, S/o:G.Subba Reddy, Aged 56 years, Hindu, Agriculture, Residing at D.NO: 1/65, Maddimadugu village Chinnakampalli post, C.K.Dinne Mandal, Kadapa District.
2. Paidikalva Obulesu, S/o: Subbarayudu, Aged 48 years, Hindu, Employee, Residing at D.NO: 6/6, Maddimadugu village, C.K. Dinne Mandal, Y.S.R. District.
3. Paidikalva Subbarayudu, S/o: Obulesu, Aged 24 years, Hindu, Business, Residing at D.NO: 6/6, Maddimadugu village, C.K. Dinne Mandal, Y.S.R. District.
4. Loamada Sudharshan Reddy, S/o: Chinna Gangi Reddy, Aged about 60 years, Hindu, Agriculture, residing at D.NO: 38/6431, Varada Colony, Chinna Chowk, Kadapa city, Kadapa District.
5. Valluru Chenchi Reddy gari Rukmini @ Vallur Rukmini Devi, D/o: V.C. Venkata SubbaReddy, Aged 36 years, Hindu, Kondur village Pendlimarry Mandal, YSR Kadapa District.
6. Kethu Venkata Padmavathi Devi, W/o: Sudha kar Reddy, Aged about 65 years, Hindu, House wife, Residing in D.NO: 4/33, Ranga Saipuram, Chilamkur Village, Yerraguntla Mandal, YSR Kadapa District.
7. Pathi Lakshmi Devi, W/o: P. Venkata Subba iah, Aged about 36 years, Hindu, Housewife, Residing at Sana Nagar, Back side of Ushodaya English medium School, Chilamkur Village, Yerraguntla Mandal, YSR. Kadapa District.
8. Bachugari Guru krishna , S/o: Bala Guraapa, Aged about 37 years, Hindu, employee,Residing at D.NO :6/72, Repalli village, Kondapuram Mandalam, YSR Kadapa District.
9. Shaik Mohammad Rafi , S/o: S. Abdul Nabi Saheb, Aged about 47 years, Muslim,private Employee, Residing at D.NO : 2/227, Near State Bank, Chillamkur Village, Yerraguntla Mandal , YSR Kadapa District.
10. Shaik Noorjahan, C/O: S. Abdul Nabi Saheb, Aged about 45 years, Muslim, Housewife, Residing at D.NO : 2/227, Near State Bank, Chillamkur Village, Yerraguntla Mandal, YSR Kadapa District.
11. Madduru Rama Devi, W/o: M. Eswaraiah, Aged about 30 years, Hindu, House wife, Residing at D.NO: 6/6, Kurchakuntapalli village, Chilamkur post, Yerraguntla Mandal, YSR Kadapa District.
12. Sunkesula Venkata Subbama , D/o: S. obulesu, Aged about 36 years, Hindu, Housewife, Residing at D.NO 6/6, Kurchakuntapalli village, Chilamkur post, Yerraguntla Mandal, YSR Kadapa District.
13. Shaik Habeebunissa, W/o: Shaiksha Valli, Aged about 48 years, Muslim, House wife, Residing at Pathuru, Chilamkur village, Yerraguntla Mandal, YSR Kadapa District. (Aadhar card number, Cell number and E.mail I.D not available).
14.Shaik Nasimoon, W/o: S. Adbulla, Aged about 32 years, Muslim, House wife Residing at D.NO : 2-226, Near State Bank, Chilamkur village, Yerraguntla Mandal, YSR Kadapa District.

...Respondents

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై తెలిపిన పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా తీర్మాణించమని ప్రతివాదుల పైన ఐ.పి.దాఖలు చేసి వున్నది. సదరు ఐ.పి.కేసు పై కోర్టు నందు 21.02.2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు వాయిదా వున్నది. సదరు తేదీ లగాయిత్తు ప్రతివాదులు గానీ, ఎవరైనాగానీ ఎలాంటి ఆక్షేపణలు వున్నయెడల వారు గానీ, వారి తరపు న్యాయవాదులు గానీ హాజరై వారి ఆక్షేపణలు తెలియజేయవలసినదిగా కోరడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

P.RAJESH KUMAR REDDY,
Advocate,
KADAPA.